సేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం | 15 సెప్టెంబర్ 2024 | పేజీలు 8


## రిజిస్ట్రేషన్ శాఖలో ముగ్గురు అధికారులపై వేటు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్‌పై ఉన్నతాధికా రులు కన్నెర్ర చేశారు. కార్పొరేషన్ పరిధిలో నిషేధిత జాబితాలో ఉన్న భూమిని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఇందులో కీలకంగా వ్యవహరించిన జాఫర్, మిల్కిరోషన్, సింహాద్రిలను సస్పెండ్ చేసినట్లు డీఐజీ కిరణకుమార్ తెలిపారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించేవారు ఎవరైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.




# సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలి

**ఖైదీలకు సూచించిన ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మీ**

**కేంద్ర కారాగారాన్ని సందర్శన.. వసతులు పరిశీలన**

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

ఖైదీలందరూ జైలు జీవితం గడిపిన అనంతరం సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరు నగరం బుజబుజ నెల్లూరు సమీపంలోని కేంద్ర కారాగారాన్ని ఆమె సందర్శించారు. ఆమె వెంట రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రటరీ వసంత బాల, లీగల్ అడ్వైజర్ పూజిత యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా మహిళా ఖైదీల యోగ క్షేమాలను, వారికి కల్పిస్తున్న వసతి సౌకర్యాలను చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. జైలులో వంటగది, స్టోర్ రూమ్, వైద్యశాలను ఆమె పరిశీలించారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను చైర్‌పర్సన్‌కు జైలు సూపరింటెండెంట్ రాజారావు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జైళ్లల్లో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇందులో భాగంగా నెల్లూరు కేంద్ర కారాగారాన్ని సందర్శించినట్లు చెప్పారు. జైళ్లల్లో తాము పరిశీలించిన అంశాలపై మహిళా కమిషన్‌కు నివేదికను అందజేస్తామన్నారు. నెల్లూరు సెంట్రల్ జైలులో అన్ని సౌకర్యాలు బాగున్నాయన్నారు. భారతదేశంలో కుటుంబ వ్యవస్థ అత్యంత ప్రధానమైనదని, మహిళలు విచక్షణ కోల్పోయి చేస్తున్న తప్పుల వల్ల పరివర్తన చెందినా ఏళ్ల తరబడి జైలులో మగ్గిపోతూ ఉన్నారని, వారి కుటుంబ జీవితం చిన్నాభిన్నమైపోతుందన్నారు. అలాంటివారు శిక్ష అనుభవించిన తర్వాత కూడా స్వశక్తితో జీవించేలా జైలులో వృత్తి శిక్షణా కార్యక్రమాలను నేర్పిస్తున్నారని చెప్పారు. మహిళా కమిషన్ కూడా వీరికి తోడ్పాటుగా ఉండేలా కృషి చేస్తుందని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు ఆమె చెప్పారు. నెల్లూరు జైల్లో అన్ని వసతి సౌకర్యాలను బాగా కల్పిస్తున్నారని, ఖైదీల్లో మానసిక పరివర్తన కలిగేలా యోగా, ధ్యానం చేసుకునే సమావేశ హాలు, ఆధ్యాత్మిక, విజ్ఞానవంతమైన పుస్తకాలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయం, ఎటు చూసినా పచ్చని చెట్లతో

-మిగతా 2లో



స్టోర్ రూంను పరిశీలిస్తున్న ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి

వీపీఆర్ కన్వెన్షన్‌లో

## జాబ్‌మేళా గ్రాండ్ సక్సెస్

- ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి
- 900 మందికి ఆఫర్ లెటర్స్
- 750 మంది పేర్లు పరిశీలనలో ఉన్నాయి
- జాబ్‌మేళా వీపీఆర్ డ్రీమ్ ప్రాజెక్టు
- ప్రతి మూడు నెలకోసారి జాబ్ మేళా నిర్వహిస్తాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

2లో



నెల్లూరు రూరల్‌లోని వీపీఆర్ కన్వర్షన్ హాల్లో నిర్వహించిన జాబ్ మేళాలో 900 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కడం చాలా సంతోషంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ కన్వర్షన్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు దక్కించుకున్న యువతీ యువకులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి ఎంపీ వీపీఆర్ సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డి నియామక పత్రాలు అందచేశారు. *- నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :*



## దుర్గంధం మధ్య నువ్వురుపాడు కాలనీ

# జన జీవనం

**స్వచ్ఛతయే సేవలో స్పందిస్తారా !**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛత.. పరిశుభ్రత.. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత.. స్వచ్ఛభారత్.. మన ఊరు-మనపరిశుభ్రత.. తదితర అనేకానేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నా, ప్రభుత్వం ప్రజల కనీస వసతుల కల్పనకు వివిధ రకాలుగా నిధులు వెచ్చిస్తున్నా.. ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల్లో పనుల కోసం ప్రత్యేక నిధులిచ్చే పథకాలు ప్రవేశ పెడుతున్నా.. ఆత్మకూరుకు కూతవేటు దూరంలో ఉన్న నువ్వురుపాడు అరుంధతీయ కాలనీ మాత్రం కనీస వసతులకు నోచుకోవడం లేదు. ఈనెల 17వ తేదీ నుండి స్వచ్ఛతయే సేవ కార్యక్రమం అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలోనైనా ఈ కాలనీలో దుర్గంధ పరిస్థితి గుర్తించి పరిష్కరిస్తారా.. లేదా.. చూడాల్సి ఉంది. ఆ కాలనీవాసుల ఆవేదన అంతా ఇంతా కాదు. నాయకులు, అధికారులు తమ కాలనీ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారా ! వివక్ష చూపుతున్నారా ! అర్థం కావడం లేదని అంతర్మథనంతో కుమిలిపోతూ.. ఆరేళ్లపాటు అరిచి గీపెట్టగా ఎట్టకేలకు సిమెంటు రోడ్లు నిర్మించారు. అయితే సైడు కాలువలు నిర్మించనందున కాలనీలో ఆరోగ్య పరిస్థితి మాత్రం యథాతథంగా ఉంది. రోడ్లు, సైడు కాలువలు లేక నానా అవస్థలు పడుతున్నామని చెబుతుండేవారు. నేడు సైడు కాలువలు కావాలంటున్నారు. దాదాపు 40 కుటుంబాల దళితులు దశాబ్దాల తరబడి నివాసాలుంటున్న ఈ కాలనీలో ఒకటి మాత్రం సిమెంటు రోడ్లు నిర్మించగా, మిగతా అన్నీ నిలువు, అడ్డ రోడ్లన్నీ మట్టిరోడ్లే కావడంతో నాలుగు చినుకులు పడినా అడుగు పెట్టలేని పరిస్థితి. అంచులో రాళ్ళు వేసుకొని నడుస్తూ.. అగచాట్లు పడుతుండేవారు. సైడు కాలువలు లేనందున వారే రోడ్ల అంచున కాలువలు తీసుకోగా మురుగునీరు ఆ కాలువల్లో నిల్వ ఉంటూ దుర్గంధం వెదజల్లుతుంటాయి.
ఈ కాలనీకి రెండు వైపులా పంట కాలువలు,

-మిగతా 8లో

ఏలేరు వరద నష్టం.. మాన్‌మేడ్ మిస్టేక్..

## ఎస్, జగన్ మేడ్ మిస్టేక్

- రివర్స్ టెండరింగ్ పేరుతో ఏలేరు ఆధునికీకరణను అటకెక్కించిన వైసీపీ ప్రభుత్వం
- ఇప్పుడు ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణతోనే భారీ నష్టం తప్పింది
- నిరంతరం వరద బాధితుల మధ్యే ఉన్న సీఎం చంద్రబాబును ప్యాలెస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించడం హాస్యాస్పదం
- జగన్మోహన్ రెడ్డి ప్రవర్తన చూస్తుంటే.. పిచ్చి ముదిరి పాకాన పడినట్టోంది
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శ



వివరాలు 8లో

# వినాయక మండపాలను సందర్శించిన చేజర్ల





**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు పట్టణ పరిధిలోని గొల్లపాలెం వీధి గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గొల్లపాలెం వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని, గణేష్ యూత్ కమిటీ ఆహ్వానం మేరకు నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి శనివారం దర్శించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన గణేష్ యూత్ కమిటీ సభ్యులకు, వారికి సహకరించిన దాతలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సజ్జా అశోక్, గణేష్ యూత్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు బుదవరపు శివకుమార్, ఇంటురు విజయ్, గొర్రెపాటి నరసింహ, ఇందుపురు మురళీకృష్ణ రెడ్డి, వల్లేపు సురేష్, గెమిడి శివకృష్ణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

**పడుగుపాడు కేఆర్‌ఆర్ నగర్ గణేష్ మండపం సందర్శన :**

కోవూరు మండలం పెద్ద పదుగుపాడులోని కేఆర్‌ఆర్ నగర్‌లో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఆ కమిటీ ఆహ్వానం మేరకు శనివారం తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి దర్శించి పూజలలో పాల్గొని తదనంతరం అక్కడ నిర్వహించిన అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. గత 21 సంవత్సరాలుగా ఇక్కడ కేఆర్‌ఆర్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం కూడా అంతకు ముందు సంవత్సరం కంటే ఘనంగా నిర్వహిస్తువస్తున్న కేఆర్‌ఆర్ యూత్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న గొట్టిగుండల మహేష్ రెడ్డికి, వారి మిత్ర బృందానికి అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి, కరకటం మల్లికార్జున, ఇంటూరు విజయ్, మోమిడి మురళీ, ఇందుపురు మురళీ కృష్ణ రెడ్డి, గొర్రెపాటి నరసింహ, గెమిడి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ రిపోర్టర్‌కు సేవారత్న బహుకరణ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండల సీనియర్ రిపోర్టర్ ముత్తంశెట్టి కృష్ణకు ఉత్తమ సేవారత్న అవార్డును బహుకరించారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సముదాయ భవనంలో జరిగిన కార్యక్రమంలో రిపోర్టర్‌ను సత్కరించి మెమొంటోను అందజేశారు. సోమలరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు పొందిన నేపథ్యంలో కృష్ణకు ఆ సంస్థ తరపున అవార్డు అందించారు.




# సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలి





*(మొదటి పేజీ తరువాయి)*

ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం పట్ల జైలు అధికారులను ఆమె అభినందించారు. మహిళలకు న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా సత్వర న్యాయ సహాయందేలా చూడాలని ఆమె జైలు అధికారులకు సూచించారు. జైలులో తాము పరిశీలించిన అంశాలను జాతీయ మహిళా కమిషన్ కు నివేదిస్తామని, ఖైదీల సంక్షేమానికి మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందేలా కృషి చేస్తామని ఆమె చెప్పారు. ఖైదీలతో మమేకమైన మహిళా కమిషన్ చైర్పర్సన్ ఖైదీలతో మమేకమైన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి వివిధ అంశాల పట్ల మహిళా ఖైదీలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.జైలులో ఎలా చూసుకుంటున్నారు, ఆహారం బాగుందా, వైద్య సేవలు అందిస్తున్నారా... ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులు సరిదిద్దుకొని శిక్ష అనుభవిస్తున్న సమయంలో పరివర్తన చెంది మంచిగా, సాటి మానవులను ప్రేమిస్తూ సమాజ హితమైన జీవితాన్ని జీవించాలని ఉద్బోధించారు. తప్పులు చేసి జైలులో శిక్ష అనుభవించడం వల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై.. ఆ కుటుంబాలు దీనస్థితిలో ఉంటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కూడా సమాజాన్ని, తమ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిగా జీవించాలని సూచించారు. జైలు జీవితాన్ని శిక్షగా భావించకుండా మార్పు కోసం వినియోగించుకోవాలని సూచించారు. తొలుత ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన స్టాల్‌ను ఆమె పరిశీలించారు. చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో పౌష్టికాహార స్టాల్ చాలా బాగుందని ఆమె కితాబిచ్చారు.

ఈ సందర్భంగా మహిళా ఖైదీల ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం నెల్లూరు ఆర్అండ్‌బి అతిథి గృహంలో పలువురు మహిళలు తమ సమస్యలపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాజారావు, అడిషనల్ సూపరింటెండెంట్ మహేష్ బాబు, డీఎస్పీ సాయి ప్రవీణ్, డిప్యూటీ జైలర్ కన్యాకుమారి, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, సీడీపీఓలు, జైలు అధికారులు, తదితరులు ఉన్నారు.

## రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న వల్లూరు జయప్రకాష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రపంచంలో అతి పెద్ద పార్టీ బీజేపీ అన్ని వర్గాల నుంచి సభ్యత్వ నమోదు వేగంగా చేయాలని బీజేపీ నెత వల్లూరు జయప్రకాష్ అన్నారు. శనివా రం జిల్లా కార్యాలయంలో జరిగి న రివ్యూ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.. పెరుగుతున్న సాంకేతిక పరి జ్ఞానంతో బీజేపీ సభ్యత్వం పొందడం చాలా సులభతరమన్నారు. కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి కే.రాజేశ్వరి, జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, భరత్ కుమార్ యాదవ్, రఘునాధ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగాయత్రి విద్యామందిర్‌లో హిందీ దివాస్ వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీగాయత్రి స్కూల్లో శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణమంతా హిందీ అక్షరమాల తోరణాలు కట్టారు. అక్కడక్కడ హిందీ పదాల ఫ్ల–కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం జరిగే సమయంలో యావత్ భారతావనిని ఏకతాటిపై తెచ్చే సందర్భంలో హిందీ భాషా ఎంతగానో దోహదపడిందని.. దీంతో 1949 సెప్టెంబర్ 14వ తేదిన మహ్మాతాగాంధీ సూచనల మేరకు రాజ్యాంగంలోని 351వ అధికరణ, 8వ షెడ్యూల్డ్ ప్రకారం హిందీను జాతీయ భాషగా ఆమోదించారు. అప్పటి నుండి ప్రతి ఏటా సెప్టెంబర్ 14న హిందీ దివాస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అనంతరం హిందీ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు చిన్నారుల హిందీ సాంప్రదాయ వేషధారణ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దున్నపోతు పొడిచి మహిళ మృతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని తిరుమలాపురం పంచాయతీ గుడినరవ గ్రామంలో దున్నపోతు పొడిచి ఓ మహిళ మృతిచెందిన సంఘటన శనివారం వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మట్ల వెంగమ్మ (60) శుక్రవారం సాయంత్రం అటవీ ప్రాంతానికి మేతకెళ్లి వచ్చిన తన గేదెలను ఇంటి ఆర బయట కట్టేందుకు వెళ్లింది. ఆ సమయంలో గేదెలతోపాటు అటవీ ప్రాంతం నుంచి వచ్చిన అడవి దున్నపోతు ఒక్కసారిగా ఆమెపై దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలైంది. వెం గమ్మకు సమీపంలో ఉన్న ఆటో డ్రైవర్ రవిపై సైతం దున్నపోతు దాడి చేయడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గమనించిన గ్రామస్తులు హుటాహుటిన వెంగమ్మను చికిత్స నిమిత్తం ఉదయగిరి వైద్యశాలకు తరలించారు. వైద్యుల సూచన మేరకు అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని, బతకడం కష్టమని చెప్పడంతో కుటుంబ సభ్యులు తిరిగి వెంగమ్మను స్వగ్రామానికి తీసుకొస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. మృతిరాలికి భర్త చనిపోగా, ముగ్గురు పిల్లలు కలరు. వెంగమ్మ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకొన్నాయి. గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పొదుపు మహిళల నిరక్షరాస్యతను, ఆలోచన రహిత్యాన్ని

# సొమ్ము చేసుకుంటున్న కొందరు పొదుపు లీడర్లు

- ఒక్కో పొదుపు గ్రూపులో దాదాపుగా రూ.7 లక్షల పేదల పొదుపు మొత్తం దుర్వినియోగం
- 27 గ్రూపుల ప్రాథమిక విచారణలో దాదాపు రూ.50 లక్షలు దోషిగా తేలినప్పటికీ ఎఫ్ఐఆర్ కట్టి చేతులు దులుపుకున్న వైనం..




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పొదుపు డబ్బు కాజేసిన దోషులపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారంటూ తోటపల్లి గూడూరు మండలం నరుకూరు పొదుపు మహిళా సంఘాలకు చెందిన లీడర్లు, సభ్యులు.. జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం గోమతి నగర్‌లో జనవాణి కార్యక్రమంలో తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల కిషోర్ మాట్లాడుతూ.. గడిచిన ఐదు సంవత్సరాల్లో పొదుపు గ్రూపుల్లో పారదర్శకత లోపించింది, నెలకొకరు వాయిదా సొమ్ము అకౌంట్ బుక్ తీసుకుని వెళ్లి బ్యాంకులో కట్టాల్సింది పోయి అన్ని తామై వ్యవహరించిన పొదుపు లీడర్లు లక్షలు మింగేసారని బాధితుల వాపోతున్నారు. ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు శాంక్షన్ అయ్యాయని గ్రూపులోని 10 మందికి రూ.45 వేలు మీరు కట్టాలని తగ్గించి మొత్తం ఇవ్వబోయే సరికి మేమంతా బకాయి లేమని గ్రూప్ సభ్యులు వచ్చిన రుణ మొత్తాన్ని వెనక్కి వేసిన రూ.20 లక్షలు కూడా సొంతానికి వాడుకున్నారన్నారు. కేసు కట్టినా పురోగతికి నోచుకోలేదని, ప్రస్తుత ఎస్ఐకు ఫోన్ చేస్తే నేను కొత్తగా వచ్చానని, ఒకసారి సంప్రదించాలని తెలిపారన్నారు. పీడీ తప్పు చేసినట్లు నిరూపణ అయింది కాబట్టే కేసు పెట్టామని, ఈ గ్రూప్ సభ్యుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమస్యను పరిష్కరించ లేకపోయామని తెలుపుతున్నారు. పేదల సొమ్మును చట్టరహితంగా కాజేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద కేసులు పెట్టించి వీలైనంత త్వరగా పరిష్కరించే వరకు జనసేన పార్టీ తరపున మద్దతుగా నిలబడతామన్నారు. సోమవారం ఎస్ఐ వద్దకు వెళ్తామన్నారు. అలాగే పీడీని సంప్రదించి ఏసీ, ఏపిఎం, సీసీ, బీమ్, వివోఓలతో చర్చించి బ్యాంకు సమన్వయంతో ఈ విధంగా జరుగుతుందా.. లేక బ్యాంకు అధికారుల ప్రమేయం లేకుండా జరుగుతుందా.. అనే కోణంలో కూడా పరిశీలిస్తామని తెలిపారు.

దాదాపుగా 50 లక్షల పైచిలుకు జరిగిన అన్యాయంలో కేవలం అసిస్టెంట్ మేనేజర్‌ను మాత్రమే విధుల నుండి తప్పించి చేతులు దులుపుకోవడానికి తాము ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, పార్టీ జిల్లా లీగల్ సెల్ ఇంచార్జ్ చదలవాడ రాజేష్, కార్యాలయం ఇంచార్జ్ జమీర్, పంచాయతీరాజ్ రిటైర్డ్ ఉద్యోగి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## నేలబావిని పూడ్చాలని గ్రామస్తుల ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని తిరుమలాపురం పంచాయతీ గుడినరవ గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న నేలబావిని పూడ్చాలని గ్రామస్తులు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలు వురు గ్రామస్తులు మాట్లాడుతూ.. నివాసాలకు సమీపంలో నేలబావి ఉండడంతో ప్రమాదం పొంచి ఉందన్నారు. బావి చుట్టూరా చెట్లు ఏపుగా పెరిగి బావి కనిపించకపోవడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయపడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రమాదవశాత్తు మూగజీవాలు అందులో పడి మృతిచెందగా, చిన్నారులు సైతం బావిలో పడి గాయాలపాలైన సంఘటనలు అనేకమున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి నేలబావి పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా హిందీ బాషా దినోత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ బాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హిందీ అధ్యాపకురాలు సీహెచ్‌వీఎన్ వెంగమాంబ ఆధ్వర్యంలో జరిగిన సభలో మాట్లాడుతూ.. హిందీ మన జాతీయ భాష కావడానికి ఎందరో మహానుభావులు కృషి ఉందన్నారు. ప్రతి ఒక్కరు హిందీ నేర్చుకోవాలని, తద్వార దేశంలో ఏప్రాంతంలోనైనా నెగ్గుకురాగలమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పాటలు, ఉపన్యాస, క్విజ్ పోటీలు, మాదిరి ప్రదర్శన నిర్వహించారు. అన్ని విభాగాల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో ఏచూరి సంతాప సభ



**మర్రిపాడు మేజర్‌న్యూస్ :** మర్రిపాడు సిపిఎం భవనంలో శనివారం సిపిఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి మూలివెంగయ్య, మండల కార్యదర్శి మండల కార్యదర్శి సయ్యద్ రహమతుల్లా, సిఐటియు కార్యదర్శి బత్తల రత్తయ్య ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన దేశానికి సేవ పార్టీకి చేసిన సేవలను కొనిఆడారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, సిపిఎం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఆశయాలను కొనసాగిస్తాం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని అనంతసాగరం మండల సిపిఎం నాయకులు అన్నారు. అనంతసాగరంలో శనివారం ఏచూరి సంతాప సభను ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ నేత మరణం ప్రజాతంత్ర ఉద్యమానికి, ప్రపంచ కమ్యూనిస్టుకు సైతం తీరని లోటు అని జిల్లా కమిటీ సభ్యులు మంగళ పుల్లయ్య అన్నారు. దేశంలో అన్ని రాజకీయ పార్టీలు గౌరవం పొందిన వ్యక్తి సీతారాం అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం బడుగు, బలహీన, శ్రామిక, కార్మిక వర్గాల కోసం పరితపించిన వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అన్వర్‌బాషా, మండల సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు, గాడి సుధాకర్, ఉప్పలపాడు మస్తాన్, రాచకొండ పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల ఆవిష్కరించిన ఎస్ఐ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువత పెడదారి పడుతోందన్నారు. చిన్నతనంలోనే మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను బుగ్గి చేసుకొంటున్నారన్నారు. ప్రేమ పేరుతో, సెల్ఫోన్ మోజులో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంట ఉన్నారన్నారు. పాశ్చాత్య పోకడలకు యువతను దూరం చేసేందుకు జమాతే ఇస్లామీ హింద్ అవసరమైన ప్రతిచోట అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అకతాయిలకు పోలీసులకు తగిన బుద్ధిచెప్పాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు నస్రుల్లా, సాదియా, సన, అమీరా, వసీమ, అక్తర్, రుక్సాన తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సునీల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయగిరి గండిపాలెం సబ్ డివిజన్లో ప్రభుత్వ శాఖలో డిప్యూటీ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కె.చంద్రమౌళిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత, కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జాతికి చేసిన సేవలు, వారు కట్టించిన డ్యాంలు గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో ఆర్‌వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలోనే దళితులకు రక్షణ

### ఎస్సీ సెల్ జిల్లా నేత చాట్ల వెంకటసుబ్బయ్య



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ హయాంలోనే దళితులకు రక్షణతో పాటు వారి సంక్షేమం సాధ్యమని టిడిపి ఎస్సీ సెల్ జిల్లా నేత చాట్ల వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. నెల్లూరు నగ రంలోని స్థానిక ప్రెస్‌క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దళితుల సంక్షేమం పట్ల మరింత శ్రద్ధ వహించారన్నారు. కానీ కొంత మంది దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వైసిపి హయంలో జిల్లాలో అనేక మంది దళితులపై దాడులు జరిగాయని వీటిపై పోలీసు రెవిన్యూ దళిత సంఘాల నాయకుల సమక్షంలో విచారణ జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. కొంత మంది దళిత నేతలు ముత్తుకూరు ఘటనపై టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అవాస్తవ ప్రచారం చేయడం తగదన్నారు. దళితుల సమస్యలపై ఎప్పుడు సోమిరెడ్డి స్పందిస్తున్నారన్నారు. ముత్తుకూరు ఘటనకు సంబంధించి న్యాయ విచారణ జరిపేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

## సీజనల్‌వ్యాధులు సోకకుండా
# జాగ్రత్తలు పాటించాలి

-వైద్యాధికారిణి డాక్టర్ అస్మా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు సోకకుండేలా సిబ్బంది ప్రజలకు అన్నీ సలహాలు,సూచనలు చేసి అందరూ జాగ్రత్తలు పాటించేలా చూడాలని ఆత్మకూరు అర్బన్ ప్రాధమికారోగ్యకేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా సూచించారు. యుహెచ్‌సి వద్ద సిబ్బందికితో సెక్టార్‌మీటింగ్ నిర్వహించి ప్రసంగించారు. అడపాదడపా వర్షాలు కురుస్తున్నందున జ్వరాలు, డయేరియా సోకే అవకాశాలంటాయని ఆమె పేర్కొన్నారు.కాబట్టి అన్నీ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ప్రతిశుక్రవారం డ్రైడేగా పాటించాలని, ఇళ్ళ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలంటూ ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆమె సూచించారు. ఇళ్ళలో, పరిసరాల్లో కొబ్బరిచిప్పలు, పాతటైర్లు, పాతప్లాస్టిక్ బిందెలు, డబ్బాలు తొలగించాలని, నీరు నిల్వలేకుండా చూడాలని, వారంరోజులు నీరు నిల్వ ఉంటే ఎడిస్ దోమలు ఉత్పత్తి అవుతాయని, తద్వారా డెంగ్యు, చికెన్‌గున్యా వ్యాధులు సంక్రమిస్తాయని డాక్టర్ అస్మా పేర్కొన్నారు. మురుగునీరు నిల్వ ఉన్నప్రాంతంలో ఫిమేల్‌ఎనాసిలస్ దోమ ఉత్పత్తి అయి తద్వారా మలేరియా సోకే అవకాశం ఉందన్నారు. క్యూలెక్స్‌దోమల వలన పైలేరియా లాంటి వ్యాధులు వస్తాయన్నారు. నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలంటూ ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరచాలని ఆమె సిబ్బందిని కోరారు. నీరు నిల్వ ఉన్నచోట్ల అబ్బేట్ అనే క్రిమిసంహారకమందు, వేస్ట్ ఆయిల్‌లను వేయాలన్నారు. కాలువల్లో వ్యర్థాలుంటే మున్సిపల్ శానిటరి సిబ్బందికి తెలియజేయాలని, మున్సిపాలిటీ ద్వారా క్లోరినేషన్ చేసిన నాటిని, కాచిచల్లార్చిన నీటిని త్రాగాలని ఆమె కోరారు. వాటర్‌పైపుల లీకేజిలుంటే వెంటనే సంబంధిత అధికారులదృష్టికి తీసుకెళ్ళాలన్నారు. తాజాగా తయారుచేసి వేడిగా ఉన్న పధార్ధాలను భుజించాలని, బజార్లలో విక్రయించే పానీపూరి, లాంటి పధార్ధాలు, ఈగలువాలే పధార్ధాలు తినారాదని కూడా తెలియజేయాలని డాక్టర్ అస్మా సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ యివో సిద్ధం సుధాకర్, యు.పార్వతమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 20 ఎకరాల వరి గడ్డికి నిప్పు

### లబోదిబోమంటున్న పాడి రైతు.

**ముత్తుకూరు,(మేజర్ న్యూస్) :** 20 ఎకరాల వరిగడ్డి వామికి గుర్తు తెలియని వ్యక్తులు శనివారం నిప్పు పెట్టారు. దీంతో రెండు లక్షల రూపాయలు మేరకు విలువచేసి వరిగడ్డి అగ్నికి ఆహుతి అయింది. వరిగడ్డి యజమాని వెంకటేశ్వర్లు ఈ సంఘటన చూసి కన్నీళ్లు పెట్టుకున్నాడు. శనివారం సాయంత్రం మామిడిపూడి గ్రామంలో జరిగిన ఈ సంఘటన చూసి గ్రామస్తుల కూడా ఆవేదన వ్యక్తపరిచారు. పశువులు నోరు దగ్గర ఉన్న ఆహారాన్ని తగలబెట్టడం పట్ల గ్రామస్తులు బాధపడ్డారు. ప్రభుత్వం సహకారం అందించాలని బాధితుడు తెలిపారు.

## నామినేటెడ్ పదవుల కోసం
# అధికంగా ఆశావహుల తహతహ

### వరదలతో వాయిదాపడ్డాయా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం త్వరలో నామినేటెడ్ పోస్టులకు ఆపార్టీకోసం శ్రమించిన వారిని నియమిస్తారని చెబుతుండడంతో ఆత్మకూరు నియోజకవర్గంలో ఆశావహులు అధికంగానే కన్పిస్తున్నారు. గతనెలలోనే నామినేటెడ్‌పోస్టులు భర్తీఅవుతాయని అందరూ భావిస్తుండేవారు. విజయ వాడలో వరదలు రావడంతో వాయిదాపడ్డాయని చెబుతున్నారు. ఎప్పుడెప్పుడు విజయవాడలో సాధారణపరిస్థితి ఏర్పడుతుందా, నామినేటెడ్ పోస్టులు దక్కుతాయా అని నాయకులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి వివిద నామినేటెడ్ పోస్టులను కూటమిలోని తెలుగుదేశంకు 60శాతం, జనసేనకు 30శాతం, బిజెపికి10శాతం ఇచ్చేలా ఇప్పటికే నిర్ణయించిన విషయం తెల్సిందే. ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఇటీవల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి విజయానికి కృషిచేశారు. ఆయన ఎమ్మెల్సీ పదవిపై ఆశలుపెట్టుకున్నారని తెలుస్తోంది. మరో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యనాయుడు మేనల్లుడు, నెల్లూరు కిమ్స్‌హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్ళూరు గిరినాయుడు అన్నివిదాల ఆనం విజయం కోసం అహర్నిశలు తీవ్రంగా శ్రమించారు. ఆయనకు రాష్ట్రస్థాయి చైర్మెన్ పదవి లభించగలదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇక జిల్లాకేంద్రసహకారం బ్యాంకు మాజీ చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేయాలని భావించి వీలుకానందున విరమించుకొని ఆయనకు అభిమాననేత ఆనం విజయం కోసం తీవ్రంగా కృషిచేశారు. ఆయనకు కూడా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవి దక్కగలదని భావిస్తున్నారు. నియోజకవర్గస్థాయిలో తెలుగుదేశంనేతగా ఉన్న మాజీ మండలాధ్యక్షుడు పుట్టం బ్రహ్మానందరెడ్డి కూడా నామినేటెడ్ పదవి ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. అనాదిగా పార్టీలో ఉంటూ వివిద నియోజకవర్గాలకు పరిశీలకులుగా వ్యవహరించిన రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, అనాదిగా పార్టీకోసం తీవ్రంగా శ్రమిస్తున్న రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇక మండలాల స్థాయిలో పార్టీలో వివిద స్థాయిల్లో ఉన్న నేతలు కూడా అత్యధికంగానే నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్నారని తెలుస్తోంది. దీర్ఘకాలిక ప్రధాన ప్రజాసమస్యలపై పోరాటాలు సాగిస్తూ నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన నలిశెట్టి శ్రీధర్ కూడా ఓమోస్తర్ నామినేటెడ్ పోస్టు పొందగలరని భావిస్తున్నారు. బిజెపిలో సీనియర్లు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్‌లు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అధిష్టానం పార్టీకోసం కృషిచేసిన సీనియరన్ల జాబితాలు సేకరించిందని, పోస్టులకు ఎంపికలో ప్రాధాన్యతాక్రమం ఉంటుందని భావిస్తున్నారు. కొందరు నేతలు తమ బయోడేటాలను అధిష్టానానికి అందించారని కూడా తెలుస్తోంది. ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాల్లో దాదాపు 100మంది నామినేటెడ్ చిన్నా,పెద్దా పదవులకోసం ఆశపడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పట్టణ, మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది.



## ప్రభుత్వ వసతిగృహాల్లో
# మౌళికవసతులు కల్పించాలి : ఏవిఎస్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థులకు అన్నీ మౌళికవసతులు కల్పించాలని ఆంధ్రవిద్యార్థిసంఘం నాయకులు కోరారు. ఈమేరకు వారు ఆత్మకూరు ఆర్డీవో కె.మధులతకు ఒక వినతిపత్రం సమర్పించారు. శిధిలావస్థలకు చేరిన భవనాలస్థానే నూతన పక్కాభవనాలు నిర్మించాలని, అన్ని వసతిగృహాల్లో మౌళికవసతులు కల్పించాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. ఈసందర్భంగా ఆంధ్రవిద్యార్థిసంఘం నియోజకవర్గ కన్వీనర్ మహంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వసతిగృహాల్లో చాలావరకు మౌళికవసతులు కరువయ్యాయని, వర్షం కురిస్తే కురవడంతోపాటు కొన్ని భవనాలు కూలిపోయే పరిస్థితిగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆసమయంలో విద్యార్థులు ప్రాణాలుఅరచేతిలో పెట్టుకొని కాలం గడపాల్సి ఉంటుందన్నారు. ఆత్మకూరులోని ప్రభుత్వ బిసికళాశాల వసతిగృహం అధ్వాన్నంగా ఉందన్నారు. మన నియోజకవర్గంలోని మర్రిపాడు, రేవూరు వసతిగృహాలు కూడా దయనీయంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం వసతిగృమాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం పరిశీలించాలని, ఆలోచించాలని, తగు చర్యలు తీసుకోవాలని మహంత్‌రెడ్డి కోరారు. ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవ చూపి ఆత్మకూరు నియోజకవర్గంలోని వసతిగృహాలకు పక్కాభవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఏవిఎస్ నాయకులు శ్రీరామ్, ఆదిత్య, పూర్ణేష్, తిరుమల, ఆశిష్, శ్రీను, ఆశిక్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో "ఆపస్" కార్యాలయం ప్రారంభం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో శనివారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘం (ఆపస్) ప్రాంతీయ కార్యాలయాన్ని ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ ప్రారంభించారు. స్థానిక సోమశిల రోడ్డు సెంటర్‌లో ప్రారంభించిన ఈకార్యాలయంలో ఉపాధ్యాయులకు ఉచితంగా కంప్యూటర్, ఆన్‌లైన్ సేవలు ఉచితంగా అందిస్తామని, అందరూ సద్విని యోగం చేసుకునేలా ఏర్పాటు చేశామని ఆపస్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.అనీల్‌కుమార్ పేర్కొన్నారు. కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం , సమాజ, దేశ శ్రేయస్సు కోసం అనిచేసే ఏకైక సంస్థ ఆపస్ అన్నారు. ఆపస్ అభిమాని నలిశెట్టి శ్రీనివాసులు ఈభవననిర్మానానికి స్థలాన్ని ఉచితంగా కేటాయించారు. ఆపస్‌పై ఎనలేని అభిమానంతో స్థలం కేటాయించిన నలిశెట్టి శ్రీనివాసులు, జగదీశ్వరరావులకు ప్రత్యేక దన్యావాదాలు తెలిపిన నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆపస్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రాజగోపాలాచార్యులు, పట్నం అనీల్‌కుమార్, ఇతర రాష్ట్ర,జిల్లా నాయకులు ప్రసంగించారు. ఇదే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇటీవల పొందిన చెన్నూరు శ్రీనివాసులురెడ్డి, కలిశెట్టి రవీంద్రకుమార్, అన్నపురెడ్డి పెద వెంకటరెడ్డి, రాధాకృష్ణలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వారికి భక్తుడి కానుక.

**బోగోలు మేజర్ న్యూస్:** బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి దేవస్థానము నందు శనివారం వింజమూరు మండలం రగిపాడు వాస్తవ్యులు తమ్మినేని సుబ్బనాయుడు వారి సోదరుడు తమ్మినేని నాగేశ్వర రావు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎ. రాధాకృష్ణయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి రూ.9,50,000/- విలువగల ఎఫ్,డీ,ఆర్ ను స్వామివారికి కానుకగా సమర్పించారు.విరాళాలు సమర్పించిన దాతలకు అభినందనలు తెలిపారు.

## వరద బాధితులకు భారీ ఆర్థిక సాయం

**అనంతసాగరం (మేజర్ న్యూస్) :** అనంతసాగరం లోని శాంతినికేతన్ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం విజయవాడ వరద బాధితుల సహాయార్ధం భారీ ఆర్థిక సాయం అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్, విద్యార్థులు, సిబ్బంది తో కలిసి 1,88,500 రూపాయలను సేకరించారు.మొత్తాన్ని మండల విద్యాశాఖ అధికారి కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అందజేశారు. సహాయపు నిధిని నెల్లూరు అపస్మా వారికి అందజేస్తామని, తద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి జమ అవుతుందని ఎంఈఓ తెలిపారు.దాతృత్వం, మానవత్వం చాటి పాఠశాల తరఫున ఆర్థిక సహాయాన్ని అందించడం పట్ల ఎంఈఓ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.







# విపిఆర్ కన్వెన్షన్‌లో జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

- ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి.
- 900 మందికి ఆఫర్ లెటర్స్
- 750 మంది పేర్లు పరిశీనలో వున్నాయి.
- జాబ్ మేళా విపిఆర్ గారి డ్రీమ్ ప్రాజెక్టు
- ప్రతి మూడు నెలకోసారి జాబ్ మేళా నిర్వహిస్తాం.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) :** నెల్లూరు రూరల్ లోని విపిఆర్ కన్వర్షన్ హాల్లో నిర్వహించిన జాబ్ మేళాలో 900 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ కన్ వెన్షన్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు దక్కించుకున్న యువతీ యువకులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి ఎంపీ విపిఆర్ సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ అన్నారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహేంద్ర కంపెనీ 350 మందిని రిక్రూట్ చేసుకోగా స్థానంలో శ్రీసిటీ లోని హీరో మోటార్స్ కు 326 మంది ఎంపికయ్యారని తెలిపారు. షార్ట్ లిస్ట్ లో వున్న మరో 750 మందికి రెండు మూడు రోజులలో ఆఫర్ లెటర్స్ రానున్నాయన్నారు. ఎంపిక కాని యువతీ యువకులు నిరుత్సాహ పడవద్దని కోవూరు యువత కోసం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి జాబ్ మేళాలు నిరంతరం నిరవహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా సేవలందించిన కోవూరు టిడిపి, జనసేన మరియు బిజెపి నాయకులకు మరియు జాబ్ మేళా కు హాజరైన వివిధ విభాగాలకు చెందిన 38 కంపెనీల ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణ చైతన్య, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, అనీష్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.




## ఊపిరి ఉన్నంతకాలం ఎమ్మెల్యే శ్రీధరన్నతోనే
### ఎస్టీ సెల్ నాయకులు పాలకీర్తి రవి

**నెల్లూరు బార్కస్ మేజర్ న్యూస్ :** నెల్లూరు రూరల్ వైసిపిలో కార్యకర్తలకు, నాయకులకు ఆదరణ కరువైందని నెల్లూరు జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవి వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం నెల్లూరులోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టకాలంలో ముందు నుంచి కొనసాగుతున్న కార్యకర్తలకు మాజీ ఎంపీ ఆదాల వద్ద భరోసా, ఆదరణ కరువైదని, వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యకర్తలకు నాయకులకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కొట్టం రెడ్డి శ్రీధర్ రెడ్డితోనే ఊపిరి ఉన్నంత కాలం కొనసాగుతానని తెలిపారు. సెప్టెంబర్ 16వ తేదీన సోమవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం నందు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తనతో పాటుగా అరవ కామాక్షమ్మ, వేలూరు శంకర్ రెడ్డి, షేక్ షబ్బీర్, షేక్ అజారుద్దీన్, వడివేలు, అరవ మణి తదితరులు టిడిపిలో చేరనున్నట్లు తెలియజేశారు.



## ప్రకృతి వ్యవసాయం పై పరిశీలన

**రాపూరు మేజర్ న్యూస్ :** రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మరియు ప్రభుత్వ అడ్వైజర్ విజయకుమార్ గారు శుక్ర వారం రాపూర్ మండలం గండురుపల్లి మరియు తుమాయి గ్రామాలలో పర్యటించి ప్రకృతి వయసాయం ద్వారా జరుగుతున్న పలు కార్యక్రమాలను సందర్శించారు. అందులో భాగంగా మొదటగా గందురు పల్లి గ్రామంలో వెంకు రెడ్డి గారి పొలంలో వేసిన నిమ్మ పంటను ఎ. గ్రేడ్ మోడల్ లో వివిధ కార్యక్రమాలలో పరిశీలించడం జరిగింది ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండిస్తున్న నిమ్మ పంటకు మరియు రసాయనాలు వాడిన పంటకు తేడాను రైతులకు తెలియచేసారు. నిమ్మ పంటలో వేసిన మునగ కంది మరియు ఇతర కూరగాయలు పంటలను చూసి హర్షం వ్యక్తం చేసారు. తూమాయి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంను సందర్శించి ఏమేమి కషాయాలు ఉన్నాయో పరిశీలించడం జరిగినది. ప్రకృతి వ్యవసాయం అనేది తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తుందని భూమి సజీవంగా ఉంచడానికి పి.ఎం.డి.ఎస్ ద్వారా వేసేపంటలు మరియు జీవామృతం ద్వారా సూక్ష్మజీవులను ఉత్తేజ పరచడం ద్వారా సూక్ష్మజీవుల కదలిక వలన భూమి గుల్ల బారుతుందని తెలియజేయడం జరిగింది.ఈవిధంగా 365 రోజులు భూమి పచ్చగా ఉంచడం వల్ల భూసారం దెబ్బతినకుండా ఉంటుంది అలాగే నీటి వినియోగం కూడా తగ్గుతుందని తెలియజేశారు.గందురుపల్లి లో స్వయం సహాయక సంఘాల సభ్యులతో మరియు వెలుగు వి ఓ సభ్యులతో చర్చించారు. మహిళ సంఘాలు ద్వారా ఏవిధంగా ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు , సామూహిక ఇన్పుట్ ప్రిపరేషన్, కిచెన్ గార్డెన్స్, మహిళా సంఘాల ద్వారా తీసుకునే లోన్స్ గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ సంయుక్త అధికారి సత్యవాణి ,ఆత్మ పి.డి శివ నారాయణ పొదలకూరు డివిజన్ ఏ డీ ఏ శివనాయక్ ,మండల అగ్రికల్చర్ ఆఫీసర్, ఏ పి సి ఎన్ ఎఫ్ డీ పీ ఎం మాలకొండయ్య ,అడిషనల్ డీ పి ఎం మునిరత్నం ,ఎం టీ సుబ్బయ్య, ఎల్1, ఎల్2, ఎల్3లు, తూమాయ సర్పంచ్ పైడిపూల. చంద్రమోహన్ పాల్గొనడం జరిగింది.

## పోలీస్ కస్టడీకి మేయర్ భర్త జయవర్ధన్

**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్) :** నగరపాలక సంస్థ లో ఐఏఎస్ అధికారుల సంతకాల ఫోర్జరీ కేసులో నిందితుడుగా ఉన్న మేయర్ భర్త జయవర్ధన్ ఇప్పటికే జైల్లో ఉన్నారు. అయితే దర్గామిట్ట పోలీసులు విచారణ నిమిత్తం కోర్టును ఆశ్రయించడంతో కస్టడికి ఇవ్వాలని ఆదేశించారు. దీంతో పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలు వద్దకు చేరుకొని జయవర్ధన్ ను నాలుగు రోజుల విచారణ నిమిత్తం తీసుకెళ్లారు. ఈ అంశం నెల్లూరు నగరంలో చర్చనీయాసంగా మారింది.

## ఆములూరులో పూరి ఇల్లు దగ్ధం
### -పరామర్శించిన సోమిరెడ్డి



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** మండలంలోని సౌత్ఆములూరు గ్రామంలో శనివారం, వేకువజామున, స్థానిక తెలుగు దేశం నేత మాజీ ఎంపీటీసీ చావా కోటయ్య నాయుడు, పూరిల్లు అగ్ని ప్రమాదానికి ఆహుతి అయింది. ఇంటితోపాటుగా దాదాపు 30 లక్షల విలువ గలిగిన, నగదు, బంగారం, విలువైన డాక్యుమెంట్లు, రొయ్యల మేతకు కట్టవలసిన పన్నెండు లక్షల 50 వేల నగదు, పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు మీడియాతో బావురుమన్నారు. వినాయక ఊరేగింపు సందర్భంగా బాణాసంచా ఎగిరి ఇంటిపై పడడంతో, ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు బాధితులు తెలిపారు, గ్రామస్తులందరూ మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, వీలు కాలేదని కోటయ్య నాయుడు తెలిపారు,ఈ విషయం తెలుసుకున్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఇల్లు కాలిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సోమిరెడ్డి తో పాటు రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర, గుడ్లూరు వెంకయ్య నాయుడు, మల్లికార్జున్ నాయుడు, స్థానిక నేతలు ఉన్నారు.

## గ్రహణం లేదు.. ఆందోళన పడకండి.
### జ్యోతిష శిరోమణి డాక్టర్ జీ వీ బీ మురళీకృష్ణ.



**ముత్తుకూరు,(మేజర్ న్యూస్):** ఈనెల 17వ తేదీన భారతదేశంలో చంద్రగ్రహణం లేదని ఆందోళన పడాల్సిన అవసరం అంతకన్నా లేదని ప్రముఖ జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ తెలియజేశారు. శనివారం ఆయన ఈ విషయంపై మేజర్ న్యూస్ కు సమగ్రమైన సారాంశాన్ని తెలిపారు. గ్రహణం లేని కారణంగా గర్భిణీ స్త్రీలు, ఇతరులు ఎవరు కూడా ఎటువంటి గ్రహణ నియమాలు పాటించాల్సిన అవసరం లేదని జ్యోతిష శిరోమణి తెలిపారు. ఈనెల 18వ తేదీ నుండి మహాలయ పక్షాలు ప్రారంభం అవుతున్న సందర్భంలో పిత్రు దేవతలకు తర్పణాలు ఇవ్వాలన్నారు. జాతకంలో పిత్రు దోషం ఉన్నవారికి మహాలయ పక్షాల్లో పిత్రు తర్పణాలు, దానాలు విశేష ఫలితాలు చూపిస్తాయని ఆయన పేర్కొన్నారు. పక్షమంతా చేయలేనివారు అక్టోబర్ రెండవ తేదీన మహాలయ అమావాస్య రోజు తర్పణాలు వదలాలని జ్యోతిష శిరోమణి సూచించారు. బ్రాహ్మణులకు దానాలు ఇస్తే మరింత మంచి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. జీవించి ఉన్నప్పుడే తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలని హితవు పలికినారు.

## నేలటూరులో పశు ఆరోగ్య శిబిరం.



**ముత్తుకూరు, (మేజర్ న్యూస్) :** నేలటూరు గ్రామంలో శనివారం పశు ఆరోగ్య శిబిరం జరిగింది . పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ నాగమణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హీఫర్ ఇంటర్నేషనల్ , ఎస్ఈఐ ఎల్ ఎనర్జీ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా పశుసంవర్ధకశాఖ సహకారం తో పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది .పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు, మినరల్ మిక్చర్స్, కాల్షియం, లివర్ టానిక్స్, నట్టల మందులు పంపిణీ చేశారు . ఏడి డాక్టర్ నిర్మల, పశువుల డాక్టర్లు గోవర్ధన్, రాజ్యలక్ష్మి, సరితా, శివశంకర్ రెడ్డి) ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అధికారులు రూపేష్, హైఫర్, ఇంటర్నేషనల్ అధికారులు డా. గణేష్ నిపుణుల సహకారంతో శిబిరం విజయవంతంగా పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. పశువైద్య శిబిరం నందు పెద్ద పశువులు 412, సన్న జీవాలు 137, 13 21 కోళ్లకు ఉచితముగా మందులు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఠాగూర్ పాఠశాల ఆధ్వర్యంలో

## విజయవాడ వరద బాధితులకు 1,66,610 రూపాయల సహాయార్థం

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థంగా మండల కేంద్రమైన ఏఎస్పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం నుంచి 1,66 610 రూపాయలను విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు ఈ మేరకు విరాళంగా సేకరించిన 166610 రూపాయలు మొత్తమును ఏఎస్ పేట ఎస్సై ఏ సైదులు సమక్షంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి పాఠశాల డైరెక్టర్ దొరస్వామి రెడ్డి అందజేయడం జరిగింది ఈ మేరకు సోమవారం అపస్మా జిల్లా వారికి అందజేయడం జరుగుతుంది సేకరించిన మొత్తాన్ని జిల్లా అపస్మా ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కి పంపించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# గణపతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

**ముత్తుకూరు,(మేజర్ న్యూస్) :** బ్రహ్మ దేవం గ్రామపంచాయతీ లోని అన్ని మజార గ్రామాల్లో వినాయకచవితి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని గ్రామస్తులతో పాటు దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గణపతి భక్తులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, అత్తిపాటి సురేష్, నాటారి నాగేంద్ర బాబు, దాసరి శివప్రసాద్, కమిటీ సభ్యులు అన్నారు. శనివారం మధ్యాహ్నం దిబ్బాలమ్మ సెంటర్ వద్ద వినాయకచవితి వేడుకల్లో భాగంగా అన్నదానం కార్యక్రమం జరిగింది. వినాయక మండపంలో గ్రామస్తులు పూజలు చేశారు. అన్నదానం కార్యక్రమానికి ఉభయకర్తలుగా పెసల రమణయ్య, భువనేశ్వరి, కిరణ్ కుమార్ సహకారం ఇచ్చినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సుమారు 600 మందికి పైగా అన్నదానం స్వీకరించినట్లు తెలియజేశారు. అనంతరం గణపతి భక్తులు మాట్లాడారు. గ్రామంలో అన్నిచోట్ల ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుతున్నారని తెలియజేశారు. గణపతి ఆశీస్సులు గ్రామానికి నిండుగా ఉన్నాయన్నారు. ఎంతో మంది దాతలు సహకరిస్తున్న వల్ల కార్యక్రమాన్ని విజయవంతంగా చేస్తున్నామని గణపతి భక్తుల పేర్కొన్నారు. తమ వంతు సహకారం కూడా ఇస్తున్నట్లు తిరుమల శెట్టి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



**పొదలకూరు మేజర్ న్యూస్ :** వెంకటాచలం ఐసిడిఎస్ పరిధిలో మండలంలోని అయ్యగారి పాలెం అంగన్ వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్. ధన్యాసి. పద్మజ మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు.. ఆ తరువాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకా హారం అందజేస్తున్నట్లు తెలిపారు. రోజువారీ కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదని, ఇటువంటి కుటుంబాలకు పోషణ మాసోత్సవాల్లో పోషకాహారం అందిస్తున్నట్లు వెల్లడించారు. పౌష్టికాహార మహోత్సవాల్లో భాగంగా గర్భవతులకు ,బాలింతలకు పోషకాహారం గురించి, బరువులు తీయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల చర్యలు గురించి వివరించారు. అలాగే గర్భవతులకు సీమంతాలు చేయించి, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త మన్నవరపు జయలక్ష్మి, ఆయా రామిశెట్టి సుభాషిణి, గ్రామ పెద్దలు గోపాలయ్య, పెంచల భాస్కర్, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని జడ్పీ హైస్కూల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లలో హెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు హిందీ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో రెండో స్థానం హిందీ భాష అని హిందీ మన జాతీయ భాష అని అఖండ భారతాన్ని ఏకీకృతంగా ఉంచడంలో హిందీ భాష దే ప్రముఖ స్థానం అని తెలిపారు సంస్థ నిర్వాహకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన జాతీయ భాషగా పేరుగాంచిన హిందీ భాషకు సెప్టెంబర్ 14 ఒక ప్రత్యేకత ఉంది అని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ దివస్ హిందీ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి హరికృష్ణ ఠాగూర్ పాఠశాల డైరెక్టర్ దొరసామిరెడ్డిలు మాట్లాడుతూ హిందీ భాష చాలా వరకు సంస్కృతం నుండి గ్రహించబడినదని తెలిపారు అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థి ఎస్కే షాహుల్ 9వ తరగతి విద్యార్థిని జి వెంకట వైష్ణవి ఎనిమిదో తరగతి విద్యార్థిని చరిత ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎస్కే






ఆయిషా ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎస్కే సన ఏడవ తరగతి విద్యార్థి ఎస్కే కరీం ఆరో తరగతి విద్యార్థి వి గీతిక కస్తూరిబా గాంధీ విద్యాలయం నుండి పదవ తరగతి విద్యార్థిని వి హేమలత కే కీర్తన టి శరణ్యలకు బహుమతులు అందజేశారు అలాగే హిందీ దివస్ గురించి మాట్లాడిన బి వర్షిత ఎం ఝాన్సీ ఎన్ జాహ్నవి లకు హెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ విజేత స్కూల్ లో'' హిందీ దినోత్సవం..

**పొదలకూరు మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో హిందీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగవరపు కామాక్షి మాట్లాడుతూ మన భారతదేశం లో ఎన్నో సంస్కృతులు,ఆచారాలు విభిన్న సంప్రదాయాలు కలిగిన దేశం .భారతదేశంలో ఎన్నో భాష,యాసలతో కూడిన భిన్నత్వం లో ఏకత్వం కలిగిన గొప్ప సంస్కృతి మనది. కానీ దేశ వ్యాప్తంగా ఒక భాష ఉండడం ఎంతో అవసరం .కాబట్టి హిందీ నీ జాతీయబాష గా పరిగినించారు.ప్రతిసంవత్సరం సెప్టెంబర్ 14 తేదీన హిందిభాషా దినోత్సవంగా జరుపుకుంటారని విద్యార్థిని,విధ్యార్థులకు తెలియజేశారు.హిందీ ఉపాద్యాయినులు అయినటువంటి ఎ. ఇందిర, ఎస్. కె.రేష్మ గార్లకు కరస్పాండెంట్ కామాక్షి గారు ఘనంగా సన్మానించి బహుమతి గా స్పైడర్ ప్లాంట్ అందజేశారు.తరువాత విద్యార్థులు స్పీచ్,డ్యాన్స్ లతో అందరినీ అలరించారు. ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు వారి స్పీచ్ లు అందించారు.

# పొదలకూరులో జనసేన పార్టీ చేపట్టిన మేము సైతం విజయవాడ వరద బాధితులకు అండగా

## సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు



**పొదలకూరు మేజర్ న్యూస్ :** విజయవాడలో ఇటీవల వచ్చిన వరద కారణంగా ప్రజలు అనేక విధాలుగా కష్టాలు నష్టాలను ఎదురుకోవడం జరిగింది. అందులో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టి అనేక విధాలుగా వాళ్ళని కాపాడడం జరిగింది. అందులో ఎంతోమంది ముందుకు వచ్చి వారికీ తోచ్చిన సహాయం, స్వచ్ఛంద సంస్థలు, నాయకులు, సినీ వర్గాలు వారికి తోచిన విధంగా ఆర్థిక సాయం అందించడం జరిగింది. అందులో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి మేము సైతం అంటూ మా జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, జనసేన పార్టీ మద్దతుదారులు ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టి సర్వేపల్లి నియోజకవర్గంలోని కొంతమందిని కలిసి వారి ద్వారా వారికి తోచిన విధంగా సహాయ సహకారాలను అందుకొని సీఎం రిలీఫ్ ఫండ్కి ఈ నిధిని అందజేసే విధంగా కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని, సందూరి శ్రీహరి, పొదలకూరు మండల జనసేన పార్టీ నాయకులు నారదాసు రవి, యనమల మధు, మనోజ్ బండి, మహేష్ బండి, ప్రవీణ్ మందపల్లి, దినేష్ , వంశీ, భార్గవ్, హర్ష, అజయ్, చైతన్య, సంజూ, ప్రసాద్ కొమ్మల తదితరులు పాల్గొన్నారు.

# సీఐ, ఎస్ఐలకు సన్మానం



**ఉదయగిరి మేజర్ న్యూస్ :** స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ ఎన్.వెం కటరావు, ఎస్ఐ ఏ.శ్రీనివాసులను శనివారం టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి మిఠాయిలు అందజేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తీర్చడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న, టీడీపీ నాయకులు బొజ్జా నరసిం హులు, నల్లిపోగు రాజా, ఉప్పుటూరి పెదవెంకటయ్య, నల్లిపోగు నరసింహా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్రావిడ యూనివర్సిటీ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయడం పట్ల ఉద్యోగులు హర్షం

**- కుప్పం నియోజకవర్గ పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ద్రావిడ యూనివర్సిటీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వక జగన్ రెడ్డి చాలా ఇబ్బందులు పెట్టాడని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శనివారం నాడు ఆయన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగస్తులంటే చంద్రబాబు నాయుడుకి ఎనలేని గౌరవమని వారి యొక్క కష్టాలు తీర్చే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడుని ప్రతి ఉద్యోగస్తుడి నోట వినబడిన మాట ఇదే అన్నారు. కుప్పం ద్రావిడ యూనివర్సిటీ ఉద్యోగులకు 13 నెలల జీతం విడుదల చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుకి ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారని తెలిపారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో జీవో నెంబర్ 84, 85 మేరకు సెప్టెంబర్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరోను రద్దుచేసి ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్లో విలీనం చేసిందనీ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిబ్బంది వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర చిత్ర పటాలకు ఎక్సైజ్ కార్యాలయం వద్ద చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక శివాలయం వీధిలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని సన్నిధిలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు విఘ్నేశ్వరునికి కలిశాలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం, సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వినాయక చవితి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు.

## బంగారమ్మ కాలనీ సంఘం ఏర్పాటు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో బంగారమ్మ కాలనీ అభివృద్ధి కోసం బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘంను శనివారం నూతనంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడుగా నూతలపాటి వనమాలి నాయుడు, ఉపాధ్యక్షులుగా మనోహర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా మాధవయ్య, కార్యనిర్వాహక సభ్యులుగా భాస్కరరెడ్డి, రమణారెడ్డి, గోవిందస్వామిరెడ్డి, సోమశేఖర్ నాయుడు, లీలామోహన్ తదితరులను ఎన్నుకొన్నారు. సంఘం మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి కృషి చేస్తుందని సంఘం అధ్యక్షుడు నూతలపాటి వనమాలి నాయుడు ఈ సందర్భంగా తెలియజేశారు.

## విజయవాడ వరదబాధితులకు కుప్పం డాక్టర్ల భారీ విరాళం



**కుప్పం, మేజర్‌న్యూస్:** చరిత్రలో కనీవినీ రీతిలో వరదలతో నష్టపోయిన విజయవాడ ప్రజలకు కుప్పం డాక్టర్లు అండగా నిలిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కుప్పం బ్రాంచ్ నుండి డా. సురేష్ బాబు, డా. ప్రశాంత్, డా. మంజునాథ్, డా. సుధీర్, డా. శివ ప్రకాష్ సహా ఇతర వైద్యులు కలిసి మొత్తం 7,64,000 రూపాయలను విరాళంగా ఇచ్చారు. సి.ఎం వ్యక్తిగత సహాయకులు మనోహర్, తెదేపా అడ్వైజర్ నరేష్ చారి, మున్సిపల్ కౌన్సిలర్లు దాము, జాకీర్ లకు ఈ విరాళం అందచేశారు. ఈ డబ్బుతో 750 కుటుంబాలకు కొన్ని వస్తువులు ఒక కిట్‌గా ఇవ్వనున్నారు.

## రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజనాలబండపై శనివారం సత్యప్రమాణాల జోరు కొనసాగింది. ఈ ప్రాంతం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజనాలపై వెలసిన ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. అనుమానితులు అధిక సంఖ్యలో తరలివచ్చి సత్య ప్రమాణానికి పూనుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ గావించారు. సత్య ప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామి వారి మహిమలు తెలుసుకొని ప్రమాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానం

**- శ్రీకాళహస్తి జడ్జిలు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** లోక్ అదాలత్‌లో తీర్పు. సుప్రీంకోర్టు తీర్పుతో సమానం, సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్ ఉపయోగించుకోండని శ్రీకాళహస్తి12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ కోరారు. హైకోర్టు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం



కోర్టు సమదాయంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%నకు 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, జూనియర్ సివిల్ జడ్జ్ క్రిష్ణప్రియ. అన్ని శాఖలు ఉన్నతాధికారులు, బ్యాంక్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది. లోక్ అదాలత్‌లా పాల్గొన్నారు. న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ లోక్ అదాలతో ఇచ్చే తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానం అన్నారు ,దీనికి తిరిగి అప్పీల్ లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్ష దారులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కోర్ట్ యందు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల రాజీపడని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, లేబర్ కేసులు, సివిల్ కేసులు కోర్టు వరకు వెళ్లని రాజీ పడదగిన తగాదాలు లోక్ అదాలత్ తో పరిష్కరించుకోవచ్చు. లోక్ అదాలత్ అవార్డు అప్పీలు లేని అంతిమ తీర్పు అని తెలిపారు, నేడు లోక్ అదాలత్ లో ఇరుపక్షాల కక్షిదారులకు న్యాయం జరిగే విధంగా కొన్ని కేసులను సత్వర తీర్పు ఇచ్చామని తెలియజేశారు.

## ఆనంద్ గౌడ్‌ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి పరామర్శ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్‌ను పశ్చిమ రాయలసీమ పట్టుబద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై శాస్త్ర చికిత్స చేసుకొని కోలుకుంటున్న ఆనంద్ గౌడ్ ను శనివారం పద్మావతి నగర్ వారి నివాసానికి వెళ్లి ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు చప్పిడి మహేష్ నాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, జయప్రకాష్, తెలుగు యువత, కె.రామ్మోహన్, అశోక్, రాజు, భద్ర యాదవ్ పాల్గొన్నారు.





## వరద బాధితులకు విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వరద బాధితుల సహాయార్థం ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తమ వంతుగా ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం అందించారు. ఈ మేరకు శనివారం ఎడిఫై, అకార్డ్, వెరిటాస్ సైనిక్ స్కూల్, సత్వా స్కూల్, కాండోర్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌ను మర్యాదపూర్వ కలిసి నాలుగు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి నాలుగు లక్షల రూపాయలు విరాళం అందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సలకు 25 మంది ఎంపిక

**కుప్పం,మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో శనివారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక కంటి సమస్యలు ఉన్నటువంటి వృద్ధులు, మధ్యవయస్కులు వందమందికి పెట్కగా పాల్గొన్నారు. ప్రతి నెల రెండవ శనివారం లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లైన్స్ క్లబ్ అడ్వైసర్




డా.ఎ.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తమ నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత వైద్యాన్ని అందుకుంటున్నారని, ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి ఎవరైనా కంటి శస్త్ర చికిత్సకు అర్హులవుతారు వారిని పిఇఎస్ ఆసుపత్రి వారు వారికి మెరుగైన వైద్య సేవలను అందించి వారి దీర్ఘకాలిక కంటి సమస్యలకు పరిష్కారం చెబుతున్నారని ఇంతటి మంచి కార్యక్రమానికి వారి వంతు సహాయాన్ని అందించడం తమకెంతో ఆనందంగా ఉందని వారికి లయన్స్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వందమందిలో 25 మంది శస్త్ర చికిత్సకు వైద్యులు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. వైద్య సేవలో పాల్గొన్న వారికి లయన్స్ క్లబ్ సభ్యులతో భోజన ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పీజీ సెల్వం, సెంథిల్ కుమార్, చరణ్, డా.కృష్ణమూర్తి, లియో అమిగోస్ కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులు, పిఈఎస్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నామే ఓనం పండుగ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నర్సింగ్ కాలేజీలో ఓనం పండుగను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసిఎన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా.ఎన్. సునీల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఓనం, కేరళ ప్రజలు 10 రోజుల పాటు ఆనందంతో చేసుకునే ఓ అద్భుతమైన పండుగ అని ఇది రాజు మహాబలి విజయంతో స్వదేశానికి రావడాన్ని సూచిస్తుంది అని తెలిపారు. కుప్పం నర్సింగ్ కాలేజీ విద్యార్థులు ఓనం సంబరాలను జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. ఈ ఓనం పండుగ ప్రతి ఒక్కరి జీవితములో నూతనమయిన సంతోషాన్ని వెలుగును ఆనందాన్ని నింపాలని ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, కవాతులు నిర్వహించారు. పువ్వులను ఉపయోగించి ఎంతో అద్భుతంగా విద్యార్థులు ముగ్గులను కాలేజీ ప్రాంగణములో వేశారు. ఇది



ఎంతగానో ఆహుతులను ఆకొట్టుకొన్నది. ఈ సందర్భంగా నిర్వహించిన కేరళ సంప్రదాయ సాంస్కృతిక పోటీలలో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమములో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసఫ్, కుప్పం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ ఏలేరు వరద నష్టం..

# మాన్‌మేడ్ మిస్టేక్.. ఎస్, జగన్ మేడ్ మిస్టేక్

- రివర్స్ టెండరింగ్ పేరుతో ఏలేరు ఆధునికీకరణను అటకెక్కించిన వైసీపీ ప్రభుత్వం
- ఇప్పుడు ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణతోనే భారీ నష్టం తప్పింది
- నిరంతరం వరద బాధితుల మధ్యే ఉన్న సీఎం చంద్రబాబును ప్యాలెస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించడం హాస్యాస్పదం
- జగన్మోహన్ రెడ్డి ప్రవర్తన చూస్తుంటే.. పిచ్చి ముదిరి పాకాన పడినట్టోంది
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్‌కు భారీగా వరద పోటెత్తి పొలాలు ముంపునకు గురయ్యాయని, చింతపల్లి, వై.రామవరం, కేడీపేట ప్రాంతాల్లో ఒక్కరోజు కురిసిన 15 సెమీ వర్షంతో ఊహించని స్థాయిలో వరద వచ్చిందని, 47 వేల క్యూసెక్కుల వరద ప్రవాహంతో పంటలు మునిగి రైతులు నష్టపోయారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా ప్రజలకు ముప్పు లేకుండా కాపాడారన్నారు. 2003లో 42 వేల క్యూసెక్కుల ప్రవాహానికి ఏలేరు రిజర్వాయర్ కింద పొలాలు మొత్తం మునిగిపోయాయాన్నారు. 2020లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 17 వేల క్యూసెక్కుల ప్రవాహానికే కాకినాడ వరకు మునిగిపోయిందని విమర్శించారు. ఇప్పుడు 47 వేల క్యూసెక్కుల ప్రవాహం వచ్చినా నష్టపరిధిని తగ్గించడంలో ప్రభుత్వం చాలా వరకు సఫలమైందని, వరద బాధితులను పరామర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి టపాసులు కాల్చుకుంటూ.. ముద్దులు పెట్టుకుంటూ.. చేతులూపుకుంటూ వెళ్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏలేరు వరద మాన్‌మేడ్ మిస్టేక్ అని జగన్మోహన్ రెడ్డి మాట్లాడారని ఎద్దేవా చేశారు. ఎస్..అది ముమ్మాటికీ మాన్ మేడ్ మిస్టేకే. ఆ మాన్ జగన్మోహన్ రెడ్డే.. అది జగన్ మేడ్ మిస్టేకే అన్నారు. ఏలేరు వరదకు కారణమైన కాలువలో ప్రవాహ స్థాయిని 10 వేల క్యూసెక్కుల నుంచి 70 వేల క్యూసెక్కులకు పెంచేందుకు 2019లో మా ప్రభుత్వం రూ.292 కోట్లు పనులకు టెండర్ పిలిచిందన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు మొదలు పెట్టే సమయంలో మా ప్రభుత్వం మారి వైసీపీ అధికారంలోకి వచ్చిందని, వైసీపీ హయాంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలువ ఆధునీకరణ పనులను మూలన పెట్టేశారన్నారు. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి, కూటమికి 164 సీట్లు ఇస్తే ఆయనకు రాష్ట్రపతి పాలన కావాలా అంటూ.. అర్జెంటుగా ఆయన సీఎం సీటులో కూర్చోవాలని కలలు కంటూ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో కీలక శాఖలైన ఇరిగే షన్, వ్యవసాయాన్ని మూతేశారన్నారు. ఏలేరు రిజర్వాయర్‌పై నిరంతరం పర్యవేక్షణ జరిపి నష్టనివారణ చేసిన ఇంజనీరింగ్ అధికారులను అభినందించాల్సింది పోయి విమర్శించడం ఆయన నైజానికి నిదర్శనమన్నారు. ఇన్ని దుర్మార్గాలు చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. విజయవాడకు వెళ్లి చంద్రబాబుపై ఆరోపణలు చేస్తాడు.. ఏలేరుకు పోయి కూడా చంద్రబాబు నాయు డినే తిడతాడని, ఊహించని వరదలతో రెండు రాష్ట్రాలు మునిగిపోతే కామన్‌సెన్స్ లేకుండా జగన్మోహన్‌రెడ్డి వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. పిచ్చి ముదిరి పాకాన పడటంతోనే ఇలా ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నాడన్నారు. వరదల సమయంలో ప్రజలకు అండగా నిలవడంలో చంద్రబాబు నాయుడు రోల్‌మోడల్‌గా నిలిచారని ఈ దేశమంతా చర్చించుకుంటోందని, బురద, వరద ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా పడవలు, జేసీబీల్లో తిరుగుతూ పది రోజుల పాటు ప్రజల మధ్యే ఉన్నారన్నారు. సీఎం నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు రోజుల తరబడి పొర్లుకట్టలపైనే ఉండి నష్ట నివారణ చర్యలు చేపట్టారన్నారు. ఐదేళ్లూ తాడేపల్లి ప్యాలెస్‌ను వదిలి బయటకు రాని జగన్మోహన్ రెడ్డి 13 కేసులతో లక్షల కోట్లు దోచుకోవడంలో రోల్‌మోడల్‌గా నిలిచాడని, వరద బాధితులకు రూ.కోటి విరాళం ఇచ్చానని ఆయన గొప్పలకు పోతున్నాడన్నారు. దేశంలో అత్యంత ధనవంతులుగా రెండు రాజకీయ కుటుంబాలు ఉంటే.. వారిలో ఒకరు ఈ జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు.




తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811


## మెగా లోక్‌అదాలత్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం న్యాయాధికారి జే.అంజయ మస్సీ ఆధ్వర్యంలో జాతీయ మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీకి ఆమోదయోగ్యమైన సివిల్, క్రిమినల్, మోటార్ వాహన ప్రమాద కేసులు, కుటుంబ వివాదాలు తదితర అపరిష్కృతంగా ఉన్న కేసులను ఇర వురి కక్షిదారుల సమక్షంలో రాజీ చేశారు. కార్యక్రమంలో ఏపీపీ ఎన్.సుకన్య, సీఐ ఎన్.వెంకటరావు, న్యాయ వాదులు సందిరెడ్డి రామారావు, సుభానీ, సుధాకర్, అల్తాఫ్, మురళి, మస్తాన్, పోలీసు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గంధం మధ్య నువ్వురుపాడు కాలనీ జన జీవనం

(మొదటి పేజీ తరువాయి)



మరో రెండు వైపులా పంట పొలాలు ఉన్నందున ఈ సైడు కాలువల్లో మురుగు నీరు వెలుపలికి వెళ్ళే పరిస్థితి లేక ఎక్కడిక్కడే నిల్వ ఉంటూ అత్యంత దుర్గంధభరితంగా ఉంటున్నాయి. దీంతో వారంతా అనారోగ్యకర వాతావరణంలో నివాసాలుంటూ కాలం గడుపుతున్నారు. ఒక నెల కాదు.. ఒక సంవత్సరం కాదు.. దశాబ్దాల తరబడి వారు తమ గోడును అధికారులకు, నాయకులకు వినిపించేలా అరిచి గీపెడుతుండేవారు. ఎన్నికల సమయాల్లో మాత్రం వారంతా దయనీయమైన పరిస్థితిని నాయకులకు విన్నవించడం, వారు హామీలిచ్చి వెళ్లడం, ఆమాటే మరువడం పరిపాటిగా మారింది. ఈ కాలనీలో సైడు కాలువల్లో నీరు వెలుపలికి వెళ్ళే పరిస్థితి లేక దోమలు అధికంగా ఉంటాయని, నాలుగేళ్ళ క్రితం ఆరేడు మందికి డెంగ్యు సోకగా చెన్నై, నెల్లూరు ప్రాంతాల్లో అధిక వ్యయంతో నయం చేయించుకున్నామని, కూలీనాలీ ద్వారా జీవనం చేసుకుంటున్న పేదలమైన తమగోడును వివిధ శాఖల అధికారులకు అప్పట్లో విన్నవించినా.. ఒక్కరు కూడా తమ కాలనీలో అడుగు కూడా పెట్టలేదని వారు ఆవేదనతో వివరించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ గోడు ఆలపించి కాలనీలో దయనీయంగా ఉన్న పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతుండగా.. ఏడాదిన్నర క్రితం కక్షను వీడారో, వివక్షను విడనాడారో కానీ, సిమెంటు రోడ్లు నిర్మించారు. అయితే సైడు కాలువలు నిర్మించనందున రోడ్లకిరువైపులా బురదనీరు, మురుగునీటి బెడద తప్పడం లేదు. దోమల బెడద తీవ్రంగానే ఉంది. అనారోగ్యకర వాతావరణం కొనసాగుతోంది. ఉన్నతాధికారులు స్పందించి సైడు కాలువలు నిర్మించాలని, ఆ కాలువల ద్వారా నీరు వెలుపలికి వేళ్ళేలా ఏర్పాటు చేయాలని వారంతా కోరుతున్నారు.

# రూ. 255 కోట్ల పొగాకు కొనుగోళ్లు

### డీసీపల్లిలో ముగిసిన పొగాకు వేలం

**మద్రిపాడు మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మద్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లు శనివారంతో ముగిశాయి. ఈ పొగాకు వేలం 125 రోజులు పాటు జరిగింది. అందుకు సంబంధించి వ్యాపారస్తులు ఈ ఏడాది పోటీపడి పొగాకును కొనుగోలు చేసి రూ.255 కోట్ల మేర వ్యాపారం జరిగింది. 2023-24 పంట కాలమునకు సంబంధించి డి.సి.పల్లి పొగాకు వేలం కేంద్రం పరిధిలోని పొగాకు పంట 6.30 మిలియన్ కేజీలు పొగాకు పండిచుటకు అనుంతిచింగా, 9.75 మిలియన్ కేజీలు పొగాకు పండించారు.అధికంగా పండిచిన పొగాకు పంటకు ఎటవంటి అపరాధ రసుము లేకుండా అమ్మబడి సరాసరి ధర మొత్తం రూ.261.53 తో కొనసాగింది. సరాసరి ధర గత సంవత్సరం పంట కాలము రూ.208.79 గత సంవత్సరం పంట కాలము కంటే రూ.52.74 ఎక్కువగా లభించింది. ఈ పంట కాలములో వేలం కేంద్రములో పొగాకు చూర మరియు పండు గుల్ల కూడా అమ్మబడి ఈ సంవత్సరం ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా పొగాకు రైతులు పండించిన పొగాకు పంట అమ్ముకొన్నారు. పొగాకు రైతులు సంక్షేమానికి కావలసిన అన్ని చర్యలను పొగకు బోర్డు తీసుకుంది. వచ్చే పంట కాలానికి సంంధించి ఒక బ్యారన్ కు 4275 కీలోలు అనుమతించగా, పొగకు బోర్డు అనుమతించిన మేరకే పొగాకు పంట పండించాలని, అధికముగా పండిస్తే నష్టాలు వస్తాయని మరియు పొగాకు బ్యార్నులు, భూమి అధిక కౌలు కు తీసుకోవడం వల్ల నష్టాలు వచ్చే ప్రమాదం ఉందని రైతులకు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలియజేశారు.



**రూ. 255 కోట్ల పొగాకు కొనుగోళ్లు :**

డీసీపల్లి పొగాకు వేలం కేంద్రానికి రైతులు వేలం ముగిసేసరికి రైతులు 93,374 పొగాకు బేళ్లను తీసుకురాగా వాటిలో 78,064 బేళ్ళను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల 13,393 బేళ్లు వెను తిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నో సెల్ - 3869, నోబిడ్-6950, ఆర్ఆర్-45, సిఆర్-2517గా పరిగణించబడ్డాయి. వేలంలో 41 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని రూ.255,01,53,833 కోట్లు వెచ్చించి 97,50894 లక్షల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు రూ.358లు పలుకగా కనిష్ట పొగాకు ధర రూ.66లు పలికి సరాసరి మొత్తం మీద రూ.261.53లుగా నమోదైంది. ఈ ఏడాది పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండడంతో హర్షం వ్యక్తం చేశా రు. రైతులకు అండగా నిలిచిన బోర్డు అధికారులకు అభినందనలు తెలిపారు.